క్లుప్తంగా

కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా కృష్ణ



కృష్ణకు నియామక పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: కాంగ్రెస్ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడిగా కందుకూరుకు చెందిన ఎగ్గిడి కృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేశ్, మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, ఎండీ అప్జల్ బేగ్, ఎం.నర్సింహా, కృష్ణయ్య, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో ఆర్మీఅకాడమీ

హుడాకాంప్లెక్స్: తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫలితాల్లో నందు ఆర్మీఅకాడమీ సత్తా చాటిందని, దాదాపు 550 పైగా ఉద్యోగాలు సాధించడంతో డైరెక్టర్ నందునాయక్ ఆనందం వ్యక్తం చేశారు. అకాడమీలో గ్రౌండ్ ప్రాక్టీస్ చేసిన విద్యార్థులకు ఏఆర్ కానిస్టేబుల్‌గా సుమారు 350 ఉద్యోగాలు, సివిల్, టీఎస్ఎస్‌పీ, వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 550 ఉద్యోగాలు సాధించారని వివరించారు. అకాడమీని నమ్ముకుని ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు సాధించిన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడితే ఉద్యోగం సాధించడం చాలా సులువని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోనే ఈ ఫలితాలు రాబట్టామని పేర్కొన్నారు. ఈ వారంలో ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుల్స్‌కి సక్సెస్ మీట్ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరిస్తామని నందునాయక్ తెలిపారు.

వార్డు అభివృద్ధే లక్ష్యం

కౌన్సిలర్ శివకుమార్



పనులను పరిశీలిస్తున్న శివకుమార్

తుక్కుగూడ: వార్డు అభివృద్ధే లక్ష్యమని కౌన్సిలర్ వై.శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల 4వ వార్డు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కాంట్రాక్టర్‌లు డ్రైనేజీ పనులను నాణ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు లింగం శ్రీనివాస్, శేఖర్, నర్సింహ్మ, నరేందర్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముందంజ

- జల్‌పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు
- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పట్లోళ్ల కార్తీక్



మాట్లాడుతున్న కార్తీక్ రెడ్డి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ముందంజలో దూసుకుపోతుందని బీఆర్ఎస్ జాతీయ అధికార ప్రతినిధి పట్లోళ్ల కార్తీక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జల్‌పల్లికి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.11 కోట్లు, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు 50 ఎకరాల భూమిలో రూ.300 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. సీసీ, బీటీ, భూగర్భడ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఏడు దశాబ్దాలుగా ముస్లీంలను మోసం చేస్తూ వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ముస్లీంలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.

అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు

ఇబ్రహీంపట్నం రూరల్: పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లా పనిచేస్తున్నారని.. తీరు మారకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు కొత్తకుర్మ శివకుమార్, కొశిక అయిలయ్య, కుంట గోపాల్‌రెడ్డి, నక్క శివగౌడ్, చెక్క కిషన్, ఎరుకలి రవిని అరెస్టు చేసి ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో పెట్టారు. విషయం తెలుసుకున్న మల్‌రెడ్డి రంగారెడ్డి.. ఆదిబట్ల పీఎస్‌కు వెళ్లి కౌన్సిలర్లను పరామర్శించారు. సీఐ రఘువీర్‌గౌడ్‌పై మండిపడ్డాడు. కౌన్సిలర్లను ఎందుకు అరెస్టు చేశారు. ఏ కారణంతో పోలీస్ స్టేషన్‌లో పెట్టారని నిలదీశారు. తీరు మార్చుకోకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఈసీ శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి కృషి

- విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి
- దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు 'దళిత బంధు'
- సిరిగిరిపురం గేటు వద్ద అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిగిరిపురం గేటు పక్కన ఎకర విస్తీర్ణంలో రూ.2 కోట్ల నిధులతో బీఆర్ అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ భవనాలకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశం గర్వించేలా హైదరాబాద్ నడిబొడ్డున బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర సచివాలయానికి ఆయన పేరు పెట్టి దళితుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. దళితుల సమగ్ర అభ్యున్నతికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో 24కుల సంఘాలకు స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌లను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ కె.సునితా అంధ్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆనందం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, కల్వకోల్ ఎంపీటీసీ తౌంట స్వప్న, కౌన్సిలర్ విలాస్, ఆకన్‌పల్లి సర్పంచ్ యాదయ్య, బీఆర్ఎస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బుస్సగళ్ల జంగయ్య, రావుగళ్ల బాబు, సత్తయ్య, కర్రె రాజు, సంజీవ, జంగయ్య, రవీందర్, రవి, కుమార్, పాల్గొన్నారు.

శివగంగ ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతా..

మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో రూ. కోటి 9లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు జరిగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా యాదాద్రి ఆలయ పునఃనిర్మించి అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెల్లిందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది పురాతన ఆలయాలు మహేశ్వరం శ్రీశివగంగ రాజరాజేశ్వర ఆలయం, తుక్కుగూడ శ్రీవెంకటేశ్వర ఆలయం, బాలాపూర్ వేణుగోపాల స్వామి, జిల్లెలగూడ శ్రీవెంకటేశ్వర ఆలయం, ఆర్‌కే పురం కిల్లా మైసమ్మ, ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి, ఉప్పుగడ్డ తండా సేవాలాల్ ఆలయం, రావిర్యాల జెన్నాయిగూడా ఆలయాల అభివృద్ధికి ఒక్కో ఆలయానికి కోటి చొప్పున 8 ఆలయాలకు రూ.8 కోట్ల నిధులతో పనులు ప్రారంభించామన్నారు. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, డైరెక్టర్లు కె.చంద్రయ్య, యాదమ్మ, బాల్‌రాజ్, రవి, మహేందర్, వెంకటేశ్, ఈట మురళి కృష్ణ, ప్రధాన పూజారి వీరేశం పంతులు పలువురు పాల్గొన్నారు.



రాజరాజేశ్వర ఆలయంలో శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి, సుధీర్ గౌడ్

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

గ్రామాల్లో రోడ్ల నిర్మాణంతో రైతుల భూముల ధరలు పెరిగిపోతాయని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. పెండ్యాల గ్రామంలో అమీర్‌పేట్-పెండ్యాల వయా కల్వకోల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను రూ.8 కోట్ల నిధులతో ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి వచ్చే లింకు రోడ్లను విస్తరించి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. తండాల నుంచి గ్రామాలను కలిపే లింకు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు.

వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి

కార్పొరేటర్ శ్రీవాణి



పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు. 'గుడ్ మార్నింగ్ సరూర్‌నగర్' లో భాగంగా శుక్రవారం లక్ష్మినగర్ కాలనీలో శానిటేషన్ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. పౌర సమస్యలను తెలుసుకొని వాటిని సకాలంలో పరిష్కరించాలన్నారు. స్థానికులతో కలిసి మార్నింగ్ వాక్‌లో మాట్లాడారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి స్వచ్ఛ భారత్ అభియాన్ ఒక ఉద్యమంగా చేపట్టాలన్నారు. మన దేశాన్ని పరిశుభ్రంగా, మెరుగ్గా ఆరోగ్యంగా మార్చడానికి అట్టడుగు స్థాయిలో పరిశుభ్రతను పెంపొందించేలా వ్యక్తిగత ప్రతిజ్ఞ చేసిన విషయాన్ని కార్పొరేటర్ శ్రీవాణి గుర్తు చేశారు.

అన్ని రంగాల్లో పెద్దపీట



బడంగ్‌పేట్: ఇళ్ల పట్టా సర్టిఫికెట్ అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి



కందుకూరు: బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ జంగారెడ్డి

బడంగ్‌పేట్: తెలంగాణ రాకముందు నేతన్నల చావులు కళ్లారా చూసిన కేసీఆర్ బతుకమ్మ చీరలతో వారి బతుకులకు భరోసా కల్పించిన నేత సీఎం కేసీఆర్ అని మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం బడంగ్‌పేటలోని పీఎంఆర్ గార్డెన్‌లో షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టారు. నాదర్‌గుల్, గుర్రంగూడ, అల్మాస్‌గూడలోని ఇళ్లు లేని నిరుపేదలకు 60 గజాల చొప్పున ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో నాదర్‌గుల్, గుర్రంగూడ, అల్మాస్‌గూడలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి పట్టాలిచ్చామన్నారు. గత పట్టాల స్థానంలో తిరిగి కొత్త పట్టాలు ఇస్తున్నామని ఆరు నెలల్లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, తహసీల్దార్ మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తుందని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కందుకూరులో సర్పంచ్ ఎస్.శమంతకమణి, ఎంపీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి ఆయన బతుకమ్మ చీరలను, యువతకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు బతుకమ్మను గుర్తించలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు.

తెలంగాణను దివాలా తీయించారు



మాట్లాడుతున్న జంగారెడ్డి

- పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి

కందుకూరు: ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం దివాలా తీయించిందని, అప్పులు తప్పా అభివృద్ధి ఎక్కడా కానరాదని పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం మండల అధ్యక్షుడు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో జైత్వారానికి చెందిన మాజీ సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యుడు సిద్దుగౌడ్ శంకర్, ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పని తలపెట్టిన కూడా 30 శాతం కమీషన్ తీసుకుంటుందని వారు ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను సోమరులను చేసి రాష్ట్రాన్ని దోచుకుంటుందన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందన్నారు. ఎన్నో సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘన చరిత్ర కాంగ్రెస్ సొంతమన్నారు. రానున్న ఎన్నికల్లో మహేశ్వరంలో సబితారెడ్డి ఓటమి ఖాయమన్నారు. డబుల్ బెడ్రూంలు స్థానికులకు కాకుండా ఇతర నియోజకవర్గాల వారికి ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సులేమాన్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండీ అప్జల్‌బేగ్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, కృష్ణయ్య, పాండురంగారెడ్డి, గణేష్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, బాబు, రాంచంద్రి, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

చకచకా పనులు..

- చివరి దశకు చేరుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులు
- రూ. 2.35 కోట్ల వ్యయంతో భవన నిర్మాణం
- ఆధునిక హంగులతో పదోతరగతి గదుల నిర్మాణం
- త్వరలో ప్రారంభం



చివరి దశకు చేరుకున్న జూనియర్ కళాశాల భవనం

మీర్‌పేట: చకచకా జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తుంది. మీర్‌పేటతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టులో సిర్లాహిల్స్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం కోసం పనులు ప్రారంభించింది. సంవత్సరం నుంచి ఉదయం పాఠశాల, మధ్యాహ్నం కళాశాల తరగతులు కొనసాగుతున్నాయి. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీతో పాటు వృత్తి విద్యా కోర్సులను అందిస్తున్నారు.

చివరి దశకు చేరుకున్న భవన నిర్మాణం..

కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.35కోట్లు మంజూరు చేసింది. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే పనులు 95 శాతం వరకు పూర్తయ్యాయని, పెయింటింగ్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, మరి కొన్ని రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయిస్తామని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు. పదోతరగతి గదులను ఆధునిక హంగులతో సిద్ధం చేయిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. కళాశాలకు వేరుగా టాయిలెట్లు కూడా నిర్మిస్తున్నారన్నారు.

విద్యార్థులకు ఉపయోగకరం..



ప్రభుత్వం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసిన సంవత్సరం లోపే శాశ్వత భవనం నిర్మించడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. గతంలో ఇంటర్ విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం కళాశాల దగ్గరగా ఉండడంతో విద్యార్థులకు దూరభారం తగ్గి బాగా చదువుకునే అవకాశం మెరుగవుతుంది. ప్రస్తుతం కళాశాలలో మొదటి, ద్వితీయ సంవత్సరంతో కలిపి మొత్తం 350 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

–జి సైదులు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మీర్‌పేట

ఇళ్ల స్థలాలు ఇవ్వండి

ఎమ్మెల్యేకి అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామస్తుల వినతి

అబ్దుల్లాపూర్‌మెట్: నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామస్తులు శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సొంత ఇళ్లు లేకపోవడంతో అద్దె ఇళ్లలోనే ఉంటూ జీవనం సాగిస్తున్నామని.. ప్రతీ నెలా అద్దె చెల్లించేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి.. కలెక్టర్‌తో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఎం నాయకులు నర్సింహ, శివ, ప్రభాకర్, జాను, ప్రసాద్ పాల్గొన్నారు.



మంచిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

కడ్తాల్: కానుగుబావితండాలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు ఆంజనేయ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్, బీక్యానాయక్, బీచ్యానాయక్, జాన్య, శంకర్, నాగార్జున, శ్రీను, కిషన్, రాజు,సేవ్యా, హర్యా, లక్ష్మన్, రతన్, మహేశ్, రాజు, జగన్, రాజేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్
- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు

కందుకూరు: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగుతుంది. శుక్రవారం మండల చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్, సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందించే క్రమంలో మంత్రుల వద్దకు, కలెక్టరేట్లకు వెళితే పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జయసుధ, అప్రోచ్, ముంతాజ్, వెంకటమ్మ, సువర్ణ, అనిత, సంధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభావతి, మంగ, స్వప్న, గీత, సీఐటీయూ నాయకులు గాదె సత్యం , కుమార్, కిషన్‌జీ, పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల కాల్చివేత

యాచారం: మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో బతుకమ్మ చీరలు నాణ్యతగా లేవని కాంగ్రెస్ మహిళా శ్రేణులు కాల్చేశారు. గ్రామంలోని చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ మహిళా శ్రేణులు నందిని, నిర్మల, జంగమ్మ, యాదమ్మ తదితరులు బతుకమ్మ చీరలను కాల్చేశారు. ప్రభుత్వం నాణ్యత లేని చీరలను పంపిణీ చేసి గొప్పలు చెపుకుంటుందని విమర్శించారు. ఈ చీరలు మాకొద్దంటూ నినదించారు.



చీరలను కాల్చేస్తున్న కాంగ్రెస్ మహిళా నేతలు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- తుర్కయంజాల్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



తుర్కయంజాల్: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

తుర్కయంజాల్: బీఆర్ఎస్‌తోనే అన్నిప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.3.25 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులను కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.15 కోట్ల నిధులను కూడా మంజూరు చేయించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కనీస సమాచారం ఇవ్వరా..

అయితే యంజాల్‌లోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య విభేదాలకు దారితీసింది. ప్రారంభోత్సవాల గురించి తమకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితతో పాటు పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యే రాకముందే చైర్‌పర్సన్, కౌన్సిలర్లు కొబ్బరికాయలను కొట్టి పనులను ప్రారంభించారు. 23వ వార్డులో రోడ్డు పనులను ప్రారంభించడానికి వెళ్లిన సమయంలో బీఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్‌కు.. చైర్‌పర్సన్, కౌన్సిలర్లతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకరికి ఒకరు తోసుకోవడంతో 20వ వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీకి స్వల్ప గాయాలయ్యాయి. ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకోవడానికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి ఆదిబట్ల, వనస్థలిపురం పీఎస్‌లకు తరలించారు.

బస్తీ దవాఖాన ప్రారంభం..

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో బస్తీ దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇబ్రహీంపట్నంలో రూ.37 కోట్లతో త్వరలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కాబోతుందన్నారు. ఆదిబట్లలో మెడికల్ ఆఫీసర్ పోస్టు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్తిక కోరగా తక్షణమే నియమించాలని డీఎంహెచ్‌ఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్తికగౌడ్, వైస్ చైర్‌పర్సన్ కళమ్మ, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు హరిదాసుగౌడ్, మహేందర్, శ్రీనివాస్, నాగేష్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఏఈ వీరాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

యశోదమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, పలువురు నేతలు

ఇబ్రహీంపట్నం: మాజీ పట్వారి జైన్ శ్రీరామ్‌రెడ్డి సతీమణి యశోదమ్మ దశదిన కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నేతలు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, కేవీ రమేష్‌రాజు, సుల్తాన్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న అనురాధ

ఆమనగల్లు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ అనురాధ తెలిపారు. ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో జిల్లా, మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన రూ.4.10 లక్షలతో నిర్మించే మురుగుకాలువ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ సరిత, బీఆర్ఎస్ నాయకులు పత్యానాయక్, పంతునాయక్, యాదయ్య, స్థానిక నాయకులు రమేశ్, మహేందర్, శ్రీకాంత్, భారతమ్మ, వెంకటయ్య, కృష్ణయ్య, శివ, అంజయ్య, బాల్‌రెడ్డి, శివలీల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో ప్రభుత్వం అందించిన క్రికెట్ కిట్‌ను స్థానిక యువకులకు జెడ్పీటీసీ అనురాధ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ కడారి మల్లమ్మ, ఎంపీటీసీ సరిత, నాయకులు.. పత్యానాయక్, పంతునాయక్, యాదయ్య, రాజు, సంజీవ, రవి తదితరులు పాల్గొన్నారు.